# పాఠం 20 ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

## కీలక భావనలు

- **హారీ ట్రూమన్:** 1945 మార్చి నాటి అమెరికా అధ్యక్షుడు. ఈయన "యుద్ధం వలన మనం ప్రపంచంలోకెల్లా శక్తిమంతమైన దేశంగా ఆవిర్భవించాం. చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తిమంత దేశం మరొకటి లేదు" అని పేర్కొన్నారు.
- **ఐక్యరాజ్య సమితి:** ఏర్పాటు — అక్టోబర్ 24, 1945

  ప్రారంభంలో సభ్య దేశాలు- 54

  ప్రస్తుత సభ్య దేశాలు — 193 (2014)

  అంగాలు- 6

  కేంద్రకార్యాలయం గల నగరం- న్యూయార్క్

  ముఖ్య అధికారి — సెక్రటరీ జనరల్

  ప్రస్తుత సెక్రటరీ జనరల్ - ఆంటోనియా గెటారస్
- **అంతర్జాతీయ న్యాయస్థానం గల నగరం** — ది హేగ్ (నెదర్లాండ్స్)
- **వీటో అధికారం:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాలకు ఉండే ఒక తీర్మాణాన్ని తిరస్కరించే అధికారాన్ని "వీటో అధికారం" అందురు.
- **కమ్యూనిష్టు శిబిరం:** యు.ఎస్.ఎస్.ఆర్ నేతృత్వంలోని కమ్యూనిష్టు దేశాల కూటమి.
- **పెట్టుబడిదారి శిబిరం:** అమెరికా నేతృత్వంలోని పెట్టుబడిదారి దేశాల కూటమి.
- **ద్వి ధృవ ప్రపంచం:** కమ్యూనిష్టు శిబిరం, పెట్టుబడిదారి శిబిరం గా ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. దీనినే ద్వి ధృవ ప్రపంచం అందురు.
- **ప్రచ్ఛన్న యుద్ధం:** అమెరికా, యు.ఎస్.ఎస్.ఆర్ ల మధ్య సిద్ధాంతపరంగా జరిగిన యుద్ధమే ప్రచ్ఛన్న యుద్ధం అందురు.
- **ఏక ధృవ ప్రపంచం:** యు.ఎస్.ఎస్.ఆర్ విచ్ఛన్నం తరువార అమెరికా తిరుగులేని రాజ్యంగా రూపొందింది. దీనినే ఏక ధృవ ప్రపంచం గా పిలుస్తున్నారు.

www.digitalsocialteacher.in

- పరోక్ష యుద్ధాలు: అమెరికా, యు.ఎస్.ఎస్.ఆర్ లు వివిధ దేశాలకు చెరొక వైపు మద్ధతు ఇస్తూ పరోక్షంగా యుద్ధాలలో పాల్గొనటాన్ని "పరోక్ష యుద్ధాలు" గా పేర్కొన్నారు.
- సైనిక ఒప్పందాలు: అమెరికా, రష్యాలు తమ మిత్రదేశాలతో సైనిక పరంగా కుదుర్చుకున్న ఒప్పందాలను "సైనిక ఒప్పందాలు" అందురు. ఉదా: NATO, SEATO, CENTO, వార్సా
- NATO: North Atlantic Treaty Organisation (1949 లో అమెరికా కుదుర్చుకుంది)
- SEATO: South East Asian Treaty Organisation (అమెరికా కుదుర్చుకుంది)
- CENTO: Central Treaty Organisation (అమెరికా కుదుర్చుకుంది)
- వార్సా: నాటో కు వ్యతిరేకంగా రష్యా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
- స్పుట్నిక్: అంతరిక్షంలోకి పంపిన మొదటి ఉపగ్రహం (రష్యా)
- యూరి గగారిన్: అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి వ్యక్తి (రష్యా)
- నీల్ ఆర్మ్ స్ట్రాంగ్: చంద్రుని పైకి వెళ్ళిన మొదటి వ్యక్తి (అమెరికా)
- వలస పాలిత దేశాల విముక్తి: వలస పాలనలో గల దేశాలు స్వాతంత్ర్యం పొందటాన్ని వలస పాలిత దేశాల విముక్తి అందురు.
- మూడవ ప్రపంచదేశాలు: అమెరికా, రష్యా కూటములలో చేరకుండా తటస్థ విధానాన్ని అనుసరించే దేశాలను మూడవ ప్రపంచదేశాలు అందురు.
- అలీన విధానం: కమ్యూనిష్టు, పెట్టుబడిదారీ విధానాలకు చెందని తటస్థ విధానమే అలీన విధానం. ఈ విధానాన్ని మూడవ ప్రపంచ దేశాలు అనుసరించాయి.
- అలీన విధాన రూపశిల్పులు: జవహార్ లాల్ నెహ్రూ (భారత దేశం), నాసర్ (ఈజిప్టు), మార్షల్ టిటో (యుగోస్లావియా), సుకర్నో (ఇండోనేషియా)
- బాండుంగ్ సమావేశం: ఈ సమావేశం 1955 లో ఇండోనేషియాలోని బాండుంగ్ నగరంలో జరిగింది. దీనిలో 29 ఆసియా, ఆఫ్రికా దేశాలు పాల్గొన్నాయి.
- పశ్చిమ ఆసియా: యూరప్, ఆసియాల మధ్య గల ప్రాంతాన్ని "పశ్చిమ ఆసియా లేదా మధ్య ప్రాచ్యం" అందురు.
- పశ్చిమ ఆసియా సంక్షోభం: అరబ్బులు, యూదుల మధ్య పాలస్తీన విషయమై ఏర్పడిన ఘర్షణలను "పశ్చిమ ఆసియా సంక్షోభం" అందురు.
- వాగ్దత్త భూమి: యూదులు పాలస్తీనాను "వాగ్దత్త భూమి" గా పరిగణిస్తారు.

www.digitalsocialteacher.in

- జియానిస్ట్ ఉద్యమం: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదులను ఏకం చేసి, తమ మాతృభూమి అయిన పాలస్తీనాను తిరిగి పొంది, యూదులకు ప్రత్యేక దేశాన్ని నిర్మించటానికి యూదులు చేపట్టిన ఉద్యమం.
- ఇజ్రాయిల్: యూదుల ప్రత్యేక దేశం.
- PLO: పాలస్తీన విముక్తి సంఘం. ఇది 1964 లో జోర్డాన్ లో యాసర్ అరాఫత్ నాయకత్వాన ఏర్పడింది.
- గ్లాస్ నోస్ట్, పెరిస్త్రోయికా: రష్యాలో నాటి రష్యా అధ్యక్షుడు మిహాయిల్ గోర్బచేవ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు.
- బోరిస్ ఎల్సిన్: ఇతను పార్లమెంట్ తరుపున USSR ను రద్దుపరుస్తున్నట్లు 1991 లో ప్రకటించారు.
- పంచశీల: ఈ ఐదు సూత్రాల శాంతి ఒప్పందం భారతదేశం, చైనాల మధ్య ఏప్రిల్ 29, 1954 న జరిగింది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. 20వ శతాబ్దం చివరి నాటికి ఒక్క దేశమే ప్రపంచం మీద పెత్తనం వహిస్తోంది. ఈ నేపథ్యంలో అలీనోద్యమం పాత్ర ఏమై ఉంటుంది?**

20వ శతాబ్దం చివరినాటికి ఏకైక అగ్ర రాజ్యంగా అమెరికా అవతరించింది. దాదాపు 45 సంవత్సరాల పాటు కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం 1991లో యూఎస్ఎస్ఆర్ పతనంతో ముగిసింది. ఇదే సమయంలో క్రమక్రమంగా ఎదుగుతూ వస్తున్న 'అలీనోద్యమం' పాత్ర కీలకంగా మారింది.

i. అమెరికా, రష్యా కూటములలో దేనిలో చేరకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కలిగి ఉండటమే అలీన విధానం.

ii. ప్రపంచంలో దాడులకు గురైన దేశాలకు, జాతి వివక్షతకు గురైన దేశాలకు, అలీన దేశాలు అండగా నిలబడ్డాయి.

iii. పేదరికం, అనారోగ్యం, వలసవాదం, అసమానత్వం మొదలైనవి నిర్మూలించడానికి అలీన దేశాలు కృషి చేస్తున్నాయి.

iv. ప్రపంచ శాంతి నెలకొల్పడంలో అలీన దేశాల పాత్ర కీలకమైనది.

v. అలీన దేశాలు లేకపోతే అమెరికా, రష్యాల మధ్య కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం ప్రత్యక్ష యుద్ధంగా మారి ఉండేది.

vi. మానవ హక్కుల పరిరక్షణకు, బాలల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ మొదలైన వాటిలో ఐక్యరాజ్య సమితి చేస్తున్న ప్రయత్నాలకు అలీన దేశాలు ఎంతో సహకరిస్తున్నాయి.

**౨. భారత దేశానికి పొరుగు దేశాలతో ఈ దిగువ అంశాలతో సంబంధాన్ని చూపడానికి ఒక పట్టిక తయారు చేయండి?**

**1) ఘర్షణకు కారణమైన అంశాలు ౨) యుద్ధ సంఘటనలు 3) సహాయ, సహకారఘటనలు.**

| భారత పొరుగుదేశం | ఘర్షణకు కారణమైన అంశాలు | యుద్ధ సంఘటనలు | సహాయ, సహకార ఘటనలు |
|---|---|---|---|
| చైనా | 1) జమ్మూ - కాశ్మీర్ , సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లతో సరిహద్దు వివాదం ౨) టిబెట్ వివాదం | 1) 1962లో భారత్‌పై చైనా దాడి, భారత్ ప్రతి దాడి | 1) 1954లో పంచశీల ఒప్పందం ౨) ఇటీవలి కాలంలో రెండు దేశాల ప్రధానమంత్రులు చేసుకున్న ఒప్పందాలు |
| పాకిస్తాన్ | 1) కాశ్మీర్ సమస్య ౨) సరిహద్దు వివాదాలు 3) తీవ్రవాద సమస్య 4) నదీ జలాల పంపకం సమస్య | 1) 1941-48లో కాశ్మీర్ విషయంలో యుద్ధం ౨) 1965లో కాశ్మీర్ విషయంలో యుద్ధం 3) 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం యుద్ధం 4) 1998-99లో కార్గిల్ ఆక్రమణ సందర్భంగా యుద్ధం | 1) 1965లో తాష్కెంట్ ఒప్పందం ౨) 1972లో సిమ్లా ఒప్పందం 3) వాణిజ్యం, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక రంగాలలో సహకారం |
| బంగ్లాదేశ్ | 1) సరిహద్దు సమస్య ౨) చొరబాటు సమస్య 3) నదీ జలాల పంపకం సమస్య | 1) 1971లో పాకిస్తాన్ నుంచి వేరుపడటానికి చేసిన పోరాటంలో భారతదేశం సహకరించి పాకిస్తాన్‌తో యుద్ధం చేసింది. | 1) 1971లో బంగ్లాదేశ్ ఏర్పడిన వెంటనే ౨5 సంవత్సరాల శాంతి ఒప్పందం ౨)వాణిజ్యం, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో సహకారం |
| శ్రీలంక | 1) తమిళుల సమస్య | 1) ప్రత్యక్ష యుద్ధం ఏదీ జరగలేదు ౨) తమిళ తీవ్రవాదులను అణచివేయడానికి మన దేశ సైన్యం వెళ్లింది. | 1) క్రీడలు, సాంస్కృతిక, పర్యాటకం మొద లైన విషయాల్లో సహకారం |

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt

www.digitalsocialteacher.in